సంక్షేమం, అభివృద్ధే జగనన్న లక్ష్యం

జెడ్పీ ఛైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ

యలమంచిలి: రాష్ట్రాన్ని సంక్షేమం, అభివృద్ధి రంగాల్లో ముందుకు తీసుకువెళ్లాలనే జగనన్న లక్ష్యాన్నే ఆదర్శంగా తీసుకుని జిల్లాను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని జెడ్పీ ఛైర్‌పర్సన్ గంటా పద్మశ్రీ చెప్పారు. మండలంలోని దొడ్డిపట్ల, యలమంచిలి, కొంతేరు గ్రామాల్లో మంగళవారం ఆమె వైఎస్సార్ సీపీ పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌చార్జి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి)తో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా దొడ్డిపట్ల ఇందిరమ్మ కాలనీలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాలని కాలనీ వాసులు కోరగా టెక్నికల్ ఇబ్బందులను పరిష్కరించి ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుకు కృషి చేస్తానని చెప్పారు. అనంతరం యలమంచిలి శివాలయం దగ్గర నిర్మిస్తున్న డ్రెయిన్ పనులను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీపీ రావూరి వెంకటరమణ మాట్లాడుతూ మండల కేంద్రమైన యలమంచిలిలో ఓసీ, బీసీ, ఎస్సీ కాలనీకి సంబంధించి అండర్ గ్రౌండ్ డ్రెయిన్ నిర్మాణ నిధులు మధ్యలో నిలిచిపోయాయని వాటికి నిధులు మంజూరు చేయాలని కోరగా జెడ్పీ చైర్మన్ సానుకూలంగా స్పందించారు. అనంతరం ఆమె కొంతేరు గ్రామంలోని ఇందిరమ్మ కాలనీకి వెళ్లారు. కొంతేరు గ్రామాన్ని పాలకొల్లు మున్సిపాలిటీలో కలిపే అంశం కోర్టులో ఉన్నందున అటు మున్సిపల్, ఇటు మండల పరిషత్, ఉపాధిహామీ నిధులు మంజూరుకాక గ్రామంలో అభివృద్ధి జరగడం లేదని పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షురాలు జక్కంశెట్టి భాగ్యలక్ష్మి వివరించారు. సమస్యలన్నీ తెలుసుకున్న జెడ్పీ చైర్మన్ ఘంటా పద్మశ్రీ , వైఎస్సార్ సీపీ పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌చార్జి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) ఇద్దరూ స్పందిస్తూ త్వరలోనే రోడ్డు సమస్య పరిష్కరిస్తామని మిగిలిన సమస్యలు ప్రాధాన్యతక్రమంలో తీరుస్తామని హామీనిచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ రావూరి వెంకటరమణ బుజ్జి, టీటీడీ పాలకమండలి సభ్యులు మేకా శేషుబాబు చింతలపూడి, దెందులూరు నియోజకవర్గాల పరిశీలకులు గుణ్ణం నాగబాబు, యడ్ల తాతాజీ పార్టీ మండల కన్వీనర్ పొత్తూరి బుచ్చిరాజు, పాలకొల్లు జెడ్పీటీసీ సభ్యుడు నడపన గోవింద రాజులునాయుడు, పోడూరు ఎంపీపీ సబ్బితి సుమంగళి, జిల్లా యూత్ అధ్యక్షులు కుంచనపల్లి విన్‌స్టన్‌బాబు పార్టీ నాయకులు ఓదూరి భాస్కర రావు, కల్యాణం గంగాధరరావు, బోనం బులివెంకన్న, రావూరి వెంకట కోటి మురళీకృష్ణ, చివటపు నాగేశ్వరరావు, జక్కంశెట్టి సుభాష్ చంద్రబోస్ తదితరులు పాల్గొన్నారు.


యలమంచిలి: ఇందిరమ్మ కాలనీలో జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ


పాలకొల్లు అర్బన్: జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీకి స్వాగతం పలుకుతున్న వైఎస్సార్ సీపీ పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌చార్జి గుడాల శ్రీహరి గోపాలరావు

జెడ్పీ నిధులతో జగనన్న కాలనీల్లో రోడ్లు, డ్రెయిన్‌లు

పాలకొల్లు అర్బన్: జిల్లా పరిషత్ నిధులతో జగనన్న కాలనీల్లో రోడ్లు, డ్రెయిన్‌లు, ఇతర మౌలిక సౌకర్యాలు కల్పించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ అన్నారు. పాలకొల్లు నియోజకవర్గంలో పలు సమస్యలు తెలుసుకునేందుకు ఆమె మంగళవారం సుడిగాలి పర్యటన చేశారు. పాలకొల్లు వైఎస్సార్‌సీపీ కార్యాలయానికి విచ్చేసిన పద్మశ్రీకి నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. పూలపల్లిలో పాత పంచాయతీ కార్యాలయం నుంచి కొత్త కాలనీలోకి రోడ్డు నిర్మించడానికి అవసరమైన నిధులు తక్షణం మంజూరు చేసి పనులు ప్రారంభించడానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఆమె కాలనీ రోడ్డును స్వయంగా పరిశీలించారు. సుమారు 98 మంది లబ్ధిదారులకు పట్టాలిచ్చారని, వీరిలో సుమారు 53 మంది గృహాలు నిర్మించుకున్నప్పటికీ విద్యుత్ సౌకర్యం లేక నివాసాలకు అనుకూలంగా లేవన్నారు. తక్షణం విద్యుత్ సౌకర్యం ఏర్పాటుకు వీధి లైట్లు ఏర్పాటు చేయాలని స్థానిక మహిళలు స్పజన, సులోచన తదితరులు జెడ్పీ చైర్‌పర్సన్ దృష్టికి తీసుకు వచ్చారు.

జెడ్పీ చైర్‌పర్సన్ దంపతులకు సత్కారం

పూలపల్లిలో టీటీడీ బోర్డు మెంబర్ మేకా శేషుబాబు తన స్వగృహానికి విచ్చేసిన జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్ దంపతులను గజమాలతో సత్కరించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమాల్లో జెడ్పీటీసీ సభ్యులు గుంటూరు పెద్దిరాజు, నడపన గోవింద రాజుల నాయుడు, చింతలపూడి, దెందులూరు పార్టీ పరిశీలకులు గుణ్ణం నాగబాబు, యడ్ల తాతాజీ, పార్టీ పట్టణ అధ్యక్షుడు చందక సత్తిబాబు,పాలకొల్లు, యలమంచిలి మండల పార్టీ కన్వీనర్లు ఎం.మైఖేల్‌రాజు, పొత్తూరి బుచ్చిరాజు, యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు కుంచెలపల్లి విన్‌స్టన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ క్రీడా, తెలుగు భాషా దినోత్సవం

పాలకొల్లు సెంట్రల్: విద్యతో పాటు ప్రతి విద్యార్థికి క్రీడలు కూడా ముఖ్యమైనవేనని మండల విద్యాశాఖాధికారి గుమ్మళ్ల వీరాస్వామి అన్నారు. మంగళవారం స్థానిక ఎంఎంకేఎస్ఎం మునిసిపల్ ఉన్నత పాఠశాలలో జాతీయ క్రీడా దినోత్సవం, తెలుగు భాషా దినోత్సవ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వీరాస్వామి మాట్లాడుతూ విద్యార్థులు క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వడం వల్ల మానసిక ఉల్లాసం పెంపొందుతుందన్నారు. అలాగే తెలుగు భాష అమ్మ వంటిదని అన్నారు. ఎన్ని భాషలు నేర్చుకున్నా మన తల్లిలాంటి తెలుగుబాషను మాత్రం మరువరాదని అన్నారు. ఈ సందర్భంగా పదవ తరగతిలో మొదటి నాలుగు స్థానాల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ఉపాధ్యాయులు ఆర్.బలరామరాజు సౌజన్యంతో రూ. 3 వేలు నగదు బహుమానం అందించారు. క్రీడల్లో నిర్వహించిన పోటీల్లో విజేతలకు పతకాలను అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అడ్డాల సత్యనారాయణ, ఉపాధ్యాయులు పల్లపు రాజ్‌కుమార్, జి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు. అలాగే జీవీఎస్‌వీఆర్ఎం మునిసిపల్ ప్రాథమిక పాఠశాలలో జాతీయ క్రీడా దినోత్సవం, తెలుగు భాషా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ క్రీడల పోటీలు, వ్యాసరచన పోటీల్లో విద్యార్థులకు కాపు వనిత క్లబ్ సభ్యురాళ్లు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో కాపు వనిత క్లబ్ సభ్యులు యామన విజయలక్ష్మి, మండెల లక్ష్మీ భార్గవి, కర్రే రేవతి, కుంపట్ల రీతు, జి విజయలక్ష్మీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. స్థానిక అద్దేపల్లి సత్యనారాయణమూర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ క్రీడా, తెలుగు భాషా దినోత్సవం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి రాజరాజేశ్వరి మాట్లాడుతూ గిడుగు రామ్మూర్తి పంతులు, తెలుగు భాష ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా కళాశాలలో నిర్వహించిన వ్యాసరచన, వకృత్వ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ జి మహేష్, వి.విజయలక్ష్మి, పి.దుర్గేశ్వరి తదితరులు పాల్గొన్నారు. స్థానిక దాసరి నారాయణరావు ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో తెలుగు భాషా, జాతీయ క్రీడా దినోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం కళాశాల 2022–23 సంవత్సరానికి సంబంధించిన మ్యాగజైన్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శోభారాణి, కళాశాల సభ్యులు జనార్దనగుప్త, అడబాల రమణ, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.


పాలకొల్లు: విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న ఎంఈఓ వీరాస్వామి


పాలకొల్లు అర్బన్: శివదేవునిచిక్కాల జెడ్పీ ఉన్నత పాఠశాలలో వకృత్వ పోటీలు నిర్వహిస్తున్న దృశ్యం


పెనుగొండ: ఎస్‌వీకేపీ కళాశాల ప్రిన్సిపాల్‌ను సత్కరిస్తున్న దృశ్యం

పెనుగొండలో..

పెనుగొండ: పెనుగొండ ఎస్‌వీకేపీ విద్యా సంస్థల్లో తెలుగు భాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. మంగళవారం ఉదయం ఉభయ కళాశాలల్లోనూ గిడుగు రామ్మూర్తి చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ రంకిరెడ్డి రామ్మోహన రావు మాట్లాడుతూ గిడుగు చేసిన కృషిని, వ్యవహారిక భాషకు, గ్రాంధిక భాషకు ఉన్న తేడాను వివరించారు. పలు విభాగాల్లో పోటీని నిర్వహించి బహుమతులు అందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ వైవీవీ అప్పారావు, కేవీ సూర్యనారాయణ, తెలుగు శాఖాధ్యక్షులు షేక్ ఆదంషా, డాక్టర్ ఎస్ బాలచందర్, పాలక వర్గ అధ్యక్షుడు పితాని సూర్యనారాయణ, సెక్రటరీ కరస్పాండెంట్ డాక్టర్ కే రామచంద్రరాజు, కోశాధికారి ఉద్దగిరి లవకుమార్, కే సురేష్ బాబు, కేవీ సుబ్బారావు పాల్గొన్నారు.

శివదేవునిచిక్కాలలో..

పాలకొల్లు అర్బన్: తెలుగు భాష ఔన్నత్యానికి విశేషంగా కృషి చేసిన గిడుగు రామ్మూర్తి పంతులు ప్రజల గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచిపోతారని హెచ్ఎం పి.రాము అన్నారు. మండలంలోని శివదేవునిచిక్కాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మంగళవారం తెలుగుభాషా దినోత్సవం నిర్వహించారు. గిడుగు రామ్మూర్తి చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పాఠశాల విద్యార్థులకు తెలుగుభాష గొప్పదనంపై వకృత్వ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పేరంట్స్ కమిటీ చైర్మన్ గూట్ల కుమార్ పాల్గొన్నారు.

వైఎన్ కళాశాలలో..

నరసాపురం రూరల్: మన సంస్కృతి, సాంప్రదాయాలతో అనుసంధానం కావడానికి మాతృభాష చాల శక్తివంతమైన మాధ్యమం అని ప్రముఖ కథా వాక్చాతుర్యుడు, ఇండియన్ బ్యాంకు విశ్రాంత డిప్యూటీ జోనల్ మేనేజర్ కొప్పర్తి రాంబాబు అన్నారు. స్థానిక వైఎన్ కళాశాలలో నిర్వహించిన తెలుగు భాషా వారోత్సవాల ముగింపు వేడుకల్లో ముఖ్య అతిథిగా హాజరైన రాంబాబు మాట్లాడుతూ గిడుగు రామ్మూర్తి సేవలను కొనియాడారు. ప్రిన్సిపాల్ కనకారావు, చినమిల్లి సత్యనారాయణరావు, పొన్నపల్లి శ్రీరామారావు, పొన్నపల్లి శ్రీరామారావు పాల్గొన్నారు.

సమన్వయంతో పనిచేసి అభివృద్ధి సాధించాలి

యలమంచిలి: అధికారులు, నాయకులు సమన్వయంతో పని చేసినపుడే అభివృద్ధి సాధ్యమవుతుందని ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్ అన్నారు. స్థానిక పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఎంపీపీ రావూరి వెంకటరమణ అధ్యక్షతన నిర్వహించారు. మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. మండల అధికారులంతా సామరస్యంగా పని చేయడం వల్లే మండలంలోని ప్రతి గ్రామంలో అభివృద్ధి చేశామన్నారు. ముందుగా శాఖల వారీగా జరిగిన సమీక్షలో డాక్టర్ వర్ధనపు సుభాష్‌చంద్ర స్వరూప్ మాట్లాడుతూ సెప్టెంబర్ 1 నుంచి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో కూడా ఆరోగ్యశ్రీ వైద్య సేవలు అందిస్తున్నట్లు వివరించారు. అలాగే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రతి నెల కనీసం ఐదు ప్రసవాలు చేస్తామన్నారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మహ్మద్ హసీనా మాట్లాడుతూ ఎనిమిదేళ్ల లోపు తల్లి, తండ్రి లేదా ఎవరో ఒకరు లేని పిల్లలుంటే వారికి మిషన్ వాత్సల్య పథకంలో నెలకు రూ.4 వేలు పింఛన్ మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. పంచాయతీరాజ్ ఏఈ వర్ధనపు శ్యాంబాబు మాట్లాడుతూ గడచిన నాలుగేళ్లలో పంచాయతీరాజ్ విభాగంలో రూ.33.60 కోట్ల అభివృద్ధి పనులు చేసినట్లు చెప్పారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ మర్రిపూడి సురేష్‌బాబు మాట్లాడుతూ జేజేఎం పథకంలో 52 పనులు, గడప గడపకు మన ప్రభుత్వం పథకంలో 18 పనులు చేస్తున్నట్లు వివరించారు. ఎలక్ట్రికల్ ఏఈ దున్న రాజీవ్ మాట్లాడుతూ మండలంలో ఎక్కడా విద్యుత్ కోతలు లేవన్నరు. అడపాదడపా చేస్తున్న కోతలు వాతావరణ సమస్యల వల్ల జరుగుతున్నాయని చెప్పారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కొప్పాడి శ్రీనుబాబు, సర్పంచ్‌ల చాంబర్ మండల అధ్యక్షుడు వల్లభు సాయి వెంకట నరసింహారావు, తహసీల్దార్ మాతా సునీల్‌కుమార్, ఎంపీడీఓ చివటం త్రిశూలపాణి తదితరులు పాల్గొన్నారు.


యలమంచిలి మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్

అవార్డు గ్రహీతలకు సన్మానం

జమ్మూ కశ్మీర్ రాష్ట్రంలోని శ్రీనగర్‌లో ఈ నెల 21 నుంచి 23 వరకు జరిగిన స్థిరమైన అభివృద్ధి లక్ష్యాల స్థానికీకరణ (లోకలైజేషన్ ఆఫ్ సస్టయినబుల్ డెలవప్‌మెంట్ గోల్స్) అనే అంశంపై జరిగిన జాతీయ స్థాయి వర్క్ షాప్‌లో పాల్గొని వచ్చిన పెనుమర్రు సర్పంచ్ వురు గోపిని, స్వాతంత్ర్య దినోత్సవాల్లో ఉత్తమ అధికారుల అవార్డులు స్వీకరించిన తహసీల్దార్ మాతా సునీల్‌కుమార్, డాక్టర్ వర్ధనపు సుభాష్‌చంద్ర స్వరూప్, వెటర్నరీ డాక్టర్ పోరెడ్డి చంద్రశేకరరెడ్డి, వైఎస్సార్ క్రాంతిపథం ఏపీఎం మళ్ల సోని, ఎంపీడీఓ కార్యాలయ సూపరింటెండెంట్ గుబ్బల శ్రీనివాసరావు, వీఆర్వోలు గోటేటి లక్ష్మీ నరసింహారావు (బుజ్జి), కొడవటి శ్రీరామమూర్తి, సరెళ్ల లక్ష్మి, గ్రామ కార్యదర్శులు అలీ, భవాని ఎంపీడీఓ కార్యాలయ ఆఫీస్ అబార్డినేట్ సూర్యావతి లను ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్, ఎంపీపీ రావూరి వెంకటరమణ, సర్పంచ్‌ల చాంబర్ మండల అధ్యక్షుడు వల్లభు సాయి వెంకట నరసింహారావు సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు చిలుకూరి సుబ్బారావు చౌదరి, పాలంకి శ్రీనివాసరావు, మద్దా శ్రీనివాసరావు, మేడిది విజయ జ్ఞానమణి ఎంపీటీసీ సభ్యులు డేగల సూర్యప్రభ, శిరిగినీడి లక్ష్మీ సునీత, కడలి వెంకట సుబ్బలక్ష్మి, కడలి సునీత, మానుకొండ చిట్టెమ్మ తదితరులు పాల్గొన్నారు.

నాగూర్ మీరావలీకి అండగా ఉంటాం

పెనుగొండ: ఆచంట రోడ్డులో రోడ్డు ప్రమాదానికి గురై తీవ్ర గాయాలు పాలైన ఆచంట వేమవరం గ్రామానికి చెందిన షేక నాగూర్ మీరావలీకి అండగా ఉంటానని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు తెలిపారు. ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో షేక్ మీరావలీకి తల పగలడంతో పాటు, వెన్నెముక విరిగిపోయిందని వైద్యులు ధ్రువీకరించి వైద్యానికి రూ.8 నుంచి 10 లక్షలు ఖర్చు అవుతుందని తెలిపారు. నిరుపేద కుటుంబానికి చెందిన వారు కావడంతో వైద్యం చేయించుకొనే పరిస్థితి లేకపోవడంతో ప్రాణాలు నిలబెట్టమంటూ బంధువులు, స్నేహితులు ఆర్థిస్తున్నారు. వారు మంగళవారం మాజీ మంత్రి శ్రీరంగనాథరాజును మంగళవారం కలిసి వైద్య సహాయం అందే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. దీనికి స్పందించి వైద్యులతో ఫోన్‌లో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ జక్కంశెట్టి చంటి, కర్ణబత్తుల కార్పోరేషన్ డైరక్టరు అందే నాగబసవన్న, పాల్గొన్నారు.

అభివృద్ధికి ఆటంకం

గ్రామాల్లో అభివృద్ధి జరగకుండా రెచ్చగొట్టి విద్వేషాలు రగలుస్తున్నారని మాజీమంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు ఆరోపించారు. మంగళవారం తూర్పు పాలెంలో సోమరాజు చెరువు గ్రామస్తులు డ్రయినేజీ నిర్మాణంపై మాజీ మంత్రి శ్రీరంగనాథరాజును కలిశారు. గ్రామంలోని సమస్యలను ఇబ్బందులు లేకుండా ముందుగానే సమావేశం నిర్వహించుకుని పరిష్కరించుకోవాలన్నారు. నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులకు కొందరు కొన్ని ప్రాంతాల్లో విఘాతం కల్గిస్తున్నారన్నారు. దీనిని ప్రజలే తిప్పి కొట్టాలన్నారు. సమావేశంలో ఎంపీపీ పూతినీడి వెంకటేశ్వరరావు(పెద్ద), ఆచంట మండల సర్పంచ్ సంఘ అధ్యక్షుడు సుంకర సీతారామ్, పార్టీ ప్రధాన కార్యదర్శి దంపనబోయిన బాబూరావు, జి రమేష్, దంపనబోయిన భోగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.


ఆసుపత్రి వైద్యులతో మాట్లాడుతున్న మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు

రేపు ఉచిత వైద్య శిబిరం

నరసాపురం రూరల్: పట్టణంలోని వాసా సామ్యేలు వీధిలోని బెతెస్థ టెంపుల్‌లో గురువారం డాక్టర్ విక్టర్ క్లినిక్ ఆధ్వర్యంలో డయాబెటిస్, హైపర్ టెన్షన్, కంటి, జనరల్ వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకుడు అరిటాకుల సుగుణపాల్ తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ శిబిరంలో డాక్టర్ పీజే అలెగ్జాండర్ సేవలందిస్తారన్నారు.

గుండెపోటుతో ఇల్లిందలపర్రు సొసైటీ కార్యదర్శి మృతి

పెనుమంట్ర: సోమరాజు ఇల్లిందలపర్రు సొసైటీ కార్యదర్శి పాదిలి సాయికిశోర్ (52) మంగళవారం ఉదయం గుండెపోటుతో మృతి చెందాడు. తెల్లవారు జామున అస్వస్థతకు గురైన ఆయనను తణుకు ప్రైవేటు ఆసుపత్రిలో ప్రథమ చికిత్స చేయించి విజయవాడకు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందినట్లు ఆయన బంధువులు తెలిపారు. ఆయన మృతిపై కర్రి వెంకట నారాయణరెడ్డి, కర్రి శంకర శ్రీరామారెడ్డి, వనుం సూర్యనారాయణ సంతాపం తెలిపారు.

సంక్షేమ పథకాల అమలు భేష్


మొగల్తూరులో సచివాలయం ద్వారా అందిస్తున్న సేవలను వివరిస్తున్న ఈఓపీఆర్డీ నవీన్ కిరణ్

మొగల్తూరు: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సంక్షేమ పథకాల అమలు తీరు బాగున్నాయని కేంద్ర ప్రభుత్వానికి చెందిన అధికారులు ప్రశంసించారు. కేంద్ర ప్రభుత్వ సెక్రటేరియట్‌లోని వివిధ శాఖలకు చెందిన అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ల బృందం మంగళవారం మొగల్తూరు మండలంలో పర్యటించారు. మొగల్తూరులోని 1,3 సచివాలయాలను సందర్శించి వారికి లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందిస్తున్న తీరును ఈఓపీఆర్డీ నవీన్ కిరణ్ వివరించారు. సచివాలయంలో నోటీస్ బోర్డులో ఉంచిన సంక్షేమ పథకాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు పౌష్టికాహారాన్ని అందిస్తున్న విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. అలాగే మొగల్తూరు భారీ మంచినీటి చెరువును పరిశీలించి జలజీవన్ మిషన్ నిధులు వినియోగంపై అడిగి తెలుసుకుని, జలజీవన్ మిషన్ నిధులతో నిర్మించిన ఓహెచ్ఎస్ఆర్‌ను పరిశీలించారు. కొత్తపాలెంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూసర్వేను పరిశీలించారు. శేరేపాలెం పంచాయతీ నవుడూరుగరువులో నిర్వహించిన పొలం బడి కార్యక్రమాన్ని పరిశీలించి పీఎం కిసాన్‌కు అర్హులైన రైతులను గుర్తించే విధానాన్ని ఏఓ రహీమ్‌ను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో హేమంత్ మీనా, నిషి ఇండోరా, బాసుదేవ్ యాదవ్, మయాంక్ అగర్వాల్, విశాల్, హిమాన్స్ షైనీ తదితరులు పాల్గొన్నారు.

మంచి, చెడును విద్యార్థులు గుర్తించాలి

నరసాపురం రూరల్: తల్లిదండ్రులు మనపై ప్రేమతో చూపే స్పర్శకు, ఇతరులు చెడు బుద్ధితో తాకడంలో ఉన్న తేడాను విద్యార్థులు గ్రహించాలని, ముఖ్యంగా ఆడపిల్లలు ఈ అంశాన్ని దృష్టిలో ఉంచుకోవాలని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు, నరసాపురం మండల న్యాయ సేవాసంస్థ సభ్యులు చల్లా దానయ్య నాయుడు అన్నారు. మంగళవారం యర్రంశెట్టివారి పాలెం గ్రామంలోని జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో మండల న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన న్యాయ విజ్ఞాన సదస్సుకు దానయ్య నాయుడు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థులకు ఇబ్బందులు ఎదురైనప్పుడు ధైర్యంగా తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు చెప్పాలన్నారు. కార్యక్రమంలో యర్రంశెట్టి దేవేంద్ర ఫణికర్, జాన్‌కెనడీ, నారిన శ్రీనివాసరావు, నక్కా ఆనందబాబు, ధనాల చాముండేశ్వరి, హెచ్ఎం శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఎంఎంకేఎస్ఎం ఉన్నత పాఠశాలలో

పాలకొల్లు సెంట్రల్: బాలికలు విద్యతో పాటు సమాజంలో జరిగే అఘాయిత్యాలపై కూడా అవగాహన చేసుకోవాలని బార్ అసోసియేషన్ సెక్రటరీ వేదాల నాగరాజు అన్నారు. మంగళవారం స్థానిక ఎంఎంకేఎస్ మునిసిపల్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్‌పై అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ మనతో నిత్యం కలిసిమెలిసి తిరిగే వ్యక్తులు గాని కొత్త వారు గానీ వారు మనతో ప్రవర్తించే విదానంలో బాలికలు ఎప్పుడూ అప్రమత్తంగా ఉండాలన్నారు. అలాగే చట్టాలపై పూర్తి అవగాహనతో మెలగాలన్నారు. ఈ కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ కౌన్సిల్ సభ్యులు పెంకిపూర్ణ రవిచంద్ర, న్యాయవాదులు ఆర్ ప్రభాకర్, కత్తుల సత్యనారాయణ, కె ఆశాజ్యోతి, ఆర్ హిమబిందు తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

ప్రశాంతికి అభినందనలు


విప్పర్తి ప్రశాంతిని అభినందిస్తున్న వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పొత్తూరి బుచ్చిరాజు

యలమంచిలి: వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎంపికైన చించినాడ ఎంపీటీసీ మాజీ సభ్యురాలు విప్పర్తి ప్రశాంతిని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పొత్తూరి బుచ్చిరాజు మంగళవారం పుష్పగుచ్ఛంతో అభినందించారు. కలగంపూడిలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ముదునూరి లక్ష్మీపతి రాజు, ఉచ్చుల స్టాలిన్, జవదాల సువర్ణరాజు, కల్యాణం గంగాధరరావు, వీరా ఉమాశంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే శ్రీరంగనాథరాజును కలిసిన గుడాల


మాజీ మంత్రి శ్రీరంగనాథరాజుకు పుష్పగుచ్ఛం అందిస్తున్న గుడాల గోపి

పెనుగొండ: పాలకొల్లు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి గుడాల గోపి మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజును మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా అధ్యక్షుడుగా మరోసారి నియమితులైన శ్రీరంగనాథరాజును తూర్పుపాలెంలో కలిసి ఘనంగా సత్కరించారు. పాలకొల్లు నియోజకవర్గంలో పార్టీ పటిష్టానికి తీసుకోవాల్సిన చర్యలుపై ఇరువురు నేతలు చర్చించారు. కార్యకర్తలు, నాయకులు అందరిని కలుపుకొని ముందుకు సాగాలని సూచించారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ మాజీ చైర్మన్ యడ్ల తాతాజీ, పెనుగొండ ఎంపీపీ పూతినీడి వెంకటేశ్వరరావు, పోడూరు జెడ్పీటీసీ సభ్యుడు గుంటూరి పెద్దిరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి దంపనబోయిన బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

శాంతి భద్రతలకు అధిక ప్రాధాన్యం


యలమంచిలి పోలీస్ స్టేషన్ వద్ద ఎస్పీ యు.రవిప్రకాష్‌తో సిబ్బంది

యలమంచిలి: జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఎస్పీ యు.రవిప్రకాష్ తెలిపారు. వార్షిక తనిఖీలో భాగంగా మంగళవారం ఆయన యలమంచిలి పోలీస్ స్టేషన్‌లో రికార్డులను తనిఖీ చేసి, స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నేరాల అదుపునకు సిబ్బంది కృషి చేయాలన్నారు. క్రైమ్ రేట్ తగ్గించడంతోపాటు ప్రజల రక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అనంతరం సిబ్బంది ఎదుర్కొంటున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట నరసాపురం డీఎస్పీ రవి మనోహరాచారి, పాలకొల్లు రూరల్ సీఐ కొండవీటి శ్రీనివాస కుమార్, ఎస్సై జాజుల విజయ్ నాగ ప్రసాద్ తదితరులు ఉన్నారు.

వైవీ సుబ్బారెడ్డిని కలిసిన చంద్రమౌళి


చంద్రమౌళేశ్వర రెడ్డిని సత్కరిస్తున్న టీటీడీ మాజీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి

పెనుగొండ: టీటీడీ మాజీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డిని వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి మేడపాటి సాయి చంద్రమౌళీశ్వర రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. మంగళవారం విజయవాడలోని వైవీ నివాసంలో చంద్రమౌళీశ్వర్‌రెడ్డిని ఘనంగా సత్కరించారు. పార్టీ పటిష్టతకు కృషి చేయాలని, రాబోయే ఎన్నికల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి గెలిపించడానికి అందరూ ఐక్యతగా ముందుకు సాగాలని సూచించారన్నారు. కార్యక్రమంలో విద్య వసతులు మౌలిక సదుపాయాల కల్పన కార్పొరేషన్ డైరక్టరు కొవ్వూరి వేణుమాధవ రెడ్డి పాల్గొన్నారు.

వైఎస్సార్ బీమా చెక్కు అందజేత

పాలకొల్లు అర్బన్: మండలంలోని దిగమర్రులో లివర్ క్యాన్సర్‌తో బాధపడుతూ మృతి చెందిన రాపాక సంతోష్‌కుమార్ కుటుంబానికి వైఎస్సార్ బీమా కింద రూ.లక్ష మంజూరైంది. ఈ చెక్కును సంతోష్‌కుమార్ భార్య లక్ష్మీకుమారికి మంగళవారం సర్పంచ్ రాపాక నగేష్‌కరుణాకర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కొండేటి మల్లికార్జునరావు, వెల్ఫేర్ అసిస్టెంట్ లోకేష్ పాల్గొన్నారు.

CHANGE OF NAME
I, Sri Hari Reddy Sathi, S/o Subbi Reddy. D.No. 2-11/2, Juttiga. Penumantra Mandal, West Godavari District, AP-534124, have Changed my name to Sri Hari Reddy Satti for all purpose.



సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
నరసాపురం డివిజన్
9010223729 (ఆచంట)
9010201609 (నరసాపురం)
9505507552 (పాలకొల్లు)
Office mail : tpgadvt@gmail.com